వాస్తవాలు పలుకు DD9 వార్త
TE TL/26/A2635
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి : 03 | సంచిక:98 | 20-08-2026 గురువారం | పేజీలు: 08 | వెల 3/-




## పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, SIR ప్రక్రియపై విస్తృత చర్చ..

- సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

5








# ప్రభుత్వ బోర్డు తొలగింపు

## క్రిమినల్ కేసులు ఎక్కడ

- షెడ్డు సీజ్ చేసిన రెండో రోజే అంటించిన నోటీసులు మాయం
- జోనల్ కమిషనరేట్ ముందు అక్రమార్కుల అరాచకం
- సుదర్శన్ నగర్ కాలనీ రోడ్ నంబర్ 3A లో ఘటన
- సీజ్ చేసిన షెడ్డు ని ఎస్టీఎఫ్ చేత కూల్చివేయాలి మేధావుల డిమాండ్
- సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల పై వెంటనే చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

నిబంధనలు తుంగలో తొక్కి జీరో అనుమతులతో అడ్డదారిలో అక్రమంగా శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో సుదర్శన్ నగర్ కాలనీ రోడ్ నంబర్ 3 ఏ లో నిర్మిస్తున్న షెడ్డులు మరియు సెరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో జరుగుతున్న అవినీతి అక్రమ నిర్మాణాల పై డిడి9 వార్త వరుస కథనాలు ప్రచురించింది.దీంతో శేరిలింగం పల్లి ఏసీపీ సురేందర్ రెడ్డి జాయిన్ అయిన వారం రోజుల వ్యవధిలోని తానే స్వయంగా రంగంలోకి దిగి షెడ్డు ను సీజ్ చేసారు.అక్రమ నిర్మాణం అని ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసారు ఏసీపీ తీసుకున్న నిర్ణయానికి స్థానికులు హర్షం వ్యక్తం చేసారు టౌన్ ప్లానింగ్ విభాగం లో కూడా నికార్సయిన అధికారులు ఉన్నారని ఆశ భావం వ్యక్తం చేశారు



**డిడి9 వార్త స్పెషల్ ఇన్వెస్టిగేషన్ విభాగం, హైదరాబాద్:**

అయితే ఉన్నట్టుండి అక్రమార్కులు అధికారులకు సమాచారం అందించకుండానే బోర్డు ని రాత్రికి రాత్రే పీకేసి అధికారులకు సవాలు విసిరారు బోర్డు పీకి నాలుగు రోజులు గడుస్తున్నా,నోటీస్ బోర్డు ధ్వంసం చేసిన సదరు వ్యక్తులు పై ఇప్పటికీ వరకు పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసులు నమోదు కాకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.సాక్షాత్తు ఏసీపీ అంటించిన నోటీస్ బోర్డు ను అక్రమార్కులు తొలగిస్తే చర్యలు తీసుకోవాల్సింది పోయి మీనమేషాలు లెక్కపెట్టడం వెనుక కారణమేమి ఉంటుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

మిగతా 2లో..

## 7,437 పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తులు ప్రారంభం

- సెప్టెంబర్ 9 వరకు కొనసాగనున్న ప్రక్రియ
- ఉదయం 8 గంటల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 3,697
- పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో ఖాళీలు
- ఆధార్ ఫేస్ అథెంటికేషన్ తప్పనిసరి
- వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచన

2

తెలంగాణలో పోలీసు, అనుబంధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 7,437 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ప్రక్రియ నేటి ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు (టీజీపీఆర్బీ) ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ నియామకాలకు అభ్యర్థులు సెప్టెంబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

- ప్రజలలో నమ్మకం పెంచే విధంగా పోలీసు విధులను నిర్వర్తించాలి
- మండలంలో గంజాయి, గుడుంబా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అడ్డుకట్ట వేయాలి.
- సిబ్బంది పనితనం మరింత మెరుగుపడాలి.

8





## పదో తరగతి విద్యార్థులే ప్రిన్సిపాల్ హంతకులు!

- నల్లగొండలో సంచలనం సృష్టించిన రూపారెడ్డి హత్య కేసు మిస్టరీ చేధించిన పోలీసులు
- వ్యసనాలకు బానిసై.. డబ్బుల కోసం దొంగతనానికి వచ్చి..
- ప్రిన్సిపాల్ ను హత్య చేసిన టెన్త్ స్టూడెంట్స్.. 'బాబూ' అనే ఒక్క మాటతో మారిన దర్యాప్తు కోణం
- ఐదు ప్రత్యేక పోలీసు బృందాలతో కేసును కొలిక్కి తెచ్చిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

2

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై హైకోర్టు ప్రశ్నలు

- ఉచిత పథకాలకు ప్రజాధనం ఎలా ఖర్చు చేస్తారని నిలదీత
- పథకాల చట్టబద్ధతపై ధర్మాసనం ప్రశ్నలు
- ప్రభుత్వ సంస్థలను లాభాల్లోకి తేవాలని సూచన
- భూసేకరణ బాధితులపై ఆందోళన

2



**హైదరాబాద్, ఆగస్టు 19, సిరి న్యూస్:**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాల కోసం ప్రజాధనాన్ని ఎలా ఖర్చు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను ముందుగా లాభాల బాట పట్టించి, వాటి ద్వారా వచ్చే ఆదాయంతో సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించవచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది.



## ఆయుష్ వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

- సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలి
- ఆయుష్ విద్యార్థుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

2

## రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ

- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.
- పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు.
- గత పదేళ్లలో రూ.900 కోట్ల రహదారి పనులు.. ప్రస్తుతం రూ.1,700 కోట్ల పనులు మంజూరు.
- ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి.
- ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ పూర్తి చేసేలా చర్యలు.

3





## వచ్చే నెలలో హుజూర్‌నగర్ కాలనీ ప్రారంభం

- 2,160 ఇళ్ల మోడల్ కాలనీకి తుది మెరుగులు
- అర్హులకే ఇళ్లు.. ఒక్క అనర్హుడికీ అవకాశం ఇవ్వొద్దు
- అన్ని వసతులు కల్పించాకే గృహ ప్రవేశం
- అధికారులకు మంత్రి కెప్టెన్ ఉత్తమ్ ఆదేశాలు

2

# ఆయుష్ వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

**హైదరాబాద్, ఆగస్టు 19, సిరి న్యూస్ :**

ప్రజారోగ్య పరిరక్షణలో అల్లోపతి వైద్యులతో సమానంగా అహర్నిశలు సేవలందిస్తున్న ఆయుష్ వైద్య విద్యార్థులకు స్టైఫండ్ విషయంలో తీవ్ర వివక్ష చూపడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంరద్ రావు విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరిగానే ఆయుష్ పీజీ వైద్యులు, హౌస్ సర్జన్లకు అల్లోపతితో సమానంగా స్టైఫండ్‌ను పెంచి పెండింగ్ ఎరియర్స్ సహా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎర్రగడ్డ డాక్టర్ బి.ఆర్.కె.ఆర్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, హాస్పిటల్ ప్రాంగణంలో స్టైఫండ్ పెంపు కోరుతూ 16 రోజులుగా నిరసన తెలుపుతున్న ఆయుష్ (ఆయుర్వేద, యునాని, హోమియోపతి) పీజీ వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్ల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని రామచందర్ రావు సందర్శించి బీజేపీ తరఫున సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద, యునాని, హోమియోపతి వంటి భారతీయ వైద్య విధానాల్లో సేవలందిస్తున్న పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లకు కొన్నేళ్లుగా ప్రభుత్వాలు స్టైఫండ్ పెంచకుండా అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపీలో 2006 నాటి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం భారతీయ వైద్య రంగం (ఆయుష్), అల్లోపతి వైద్య విద్యార్థులను సమానంగా చూడాలనే నిబంధన ఉందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016 నుంచి ఈ స్టైఫండ్లను నిలిపివేయడం శోచనీయమన్నారు. అల్లోపతి వైద్య విద్యార్థుల మాదిరిగానే ఆయుష్ పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లు, ఇంటర్న్‌షిప్ చేస్తున్న వారికి సమానంగా స్టైఫండ్ చెల్లించాలని న్యాయస్థానాలు స్పష్టమైన తీర్పులు ఇచ్చాయని పేర్కొన్నారు. పక్కనే ఉన్న ఏపీ ప్రభుత్వం ఆయుష్ పీజీ విద్యార్థులకు నెలకు రూ.60 వేలు, హౌస్ సర్జన్లకు రూ.25 వేలు చొప్పున స్టైఫండ్ చెల్లిస్తుంటే తెలంగాణలో మాత్రం పీజీ విద్యార్థులకు కేవలం రూ.30 వేలు, హౌస్ సర్జన్లకు రూ.13 వేలు మాత్రమే ఇవ్వడం తీవ్ర వివక్షాపూరితమని ఆయన మండిపడ్డారు. పొరుగు రాష్ట్రం అమలు చేస్తున్న నిబంధనలను తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆయుష్ వైద్యులకు సమాన స్టైఫండ్ అమలు చేయాలని అసెంబ్లీ వేదికగా డిమాండ్ చేసిన నేటి ఉపముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పెండింగ్‌లో ఉన్న ఎరియర్స్ సహా ఏపీ తరహాలో పూర్తిస్థాయి స్టైఫండ్‌ను తక్షణమే చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులు 16 రోజులుగా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ల్యాండ్ మాఫియా, భూ ఆక్రమణలపైనే దృష్టి సారిస్తూ ప్రజా సేవ చేసే వైద్య విద్యార్థుల సమస్యలను, విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆయుష్ విద్యార్థులకు అల్లోపతితో సమానంగా స్టైఫండ్ పెంచి, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటాన్ని ఉధృతం చేస్తుందని రామచందర్ రావు హెచ్చరించారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై హైకోర్టు ప్రశ్నలు

**హైదరాబాద్, ఆగస్టు 19, సిరి న్యూస్:**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాల కోసం ప్రజాధనాన్ని ఎలా ఖర్చు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను ముందుగా లాభాల బాట పట్టించి, వాటి ద్వారా వచ్చే ఆదాయంతో సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించవచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది.

**పథకాలపై ధర్మాసనం ప్రశ్నలు**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుకు సంబంధించిన చట్టపరమైన అంశాలను హైకోర్టు ప్రస్తావించింది. ప్రజాధనాన్ని ఖర్చు చేసే విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై ధర్మాసనం ప్రశ్నలు సంధించింది. పథకాల చట్టబద్ధత, వాటికి నిధుల కేటాయింపుపై విచారణలో చర్చ జరిగింది.

**ప్రభుత్వ సంస్థల ఆదాయంపై సూచన**

ప్రభుత్వ రంగ సంస్థలను ముందుగా లాభాల్లోకి తీసుకురావాలని ధర్మాసనం సూచించింది. ఆయా సంస్థల ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించే అవకాశం ఉందని పేర్కొంది. ఉచిత పథకాల కోసం ప్రజాధనాన్ని వినియోగించే విధానంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరాన్ని కోర్టు సూచించింది.

**భూ బాధితుల సమస్యలపై ఆందోళన**

భూసేకరణకు గురైన బాధితులకు సరైన న్యాయం జరగకపోవడంతో వారు తరచూ కోర్టులను ఆశ్రయించాల్సి వస్తోందని హైకోర్టు పేర్కొంది. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

**రేపటిలోగా వివరాలు ఇవ్వాలి**

భూసేకరణ బాధితుల సమస్యలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను రేపటి విచారణలోగా కోర్టు ముందుంచాలని ధర్మాసనం ఆదేశించింది. సంబంధిత వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేస్తూ తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది.

**స్టే ఎత్తివేయాలని విజ్ఞప్తి**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ఉన్న స్టేను తక్షణమే ఎత్తివేయాలని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టును కోరారు. పథకాల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రేపటి విచారణలో హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై ఆసక్తి నెలకొంది.

# 7,437 పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తులు ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 19, సిరి న్యూస్:**

తెలంగాణలో పోలీసు, అనుబంధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 7,437 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ప్రక్రియ నేటి ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు (టీజీపీఆర్బీ) ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ నియామకాలకు అభ్యర్థులు సెప్టెంబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పోలీసు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖల్లోని వివిధ పోస్టులను ఈ నియామకాల ద్వారా భర్తీ చేయనున్నారు.

**3,697 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు**

నియామకాల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులతో పాటు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఫింగర్ ప్రింట్ బ్యూరో), సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. ఫైర్ ఫైటర్లు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, జైళ్ల శాఖలో వార్డర్లు, డిప్యూటీ జైలర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. మొత్తం ఖాళీల్లో 3,697 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు ఉండటం విశేషం.

**పెరిగిన వయోపరిమితి**

ప్రభుత్వం ఈసారి అభ్యర్థుల వయోపరిమితిని పెంచడంతో దరఖాస్తుదారుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ పడనున్న నేపథ్యంలో నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

**ఆధార్ ఫేస్ అథెంటికేషన్**

దరఖాస్తు ప్రక్రియలో అక్రమాలకు తావులేకుండా ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌ను తప్పనిసరి చేశారు. అభ్యర్థులు తమ ఫోన్లలో ముందుగానే ఆధార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

**రెండు దశల్లో దరఖాస్తు**

దరఖాస్తు ప్రక్రియను పార్ట్1, పార్ట్2గా నిర్వహిస్తున్నారు. మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకున్న అనంతరం విద్యార్హత, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటో, సంతకాన్ని నిర్దేశిత పరిమాణంలో అప్‌లోడ్ చేయాలి. వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచించారు.

**చివరి రోజు వరకు ఆగొద్దు**

అభ్యర్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. అర్హతకు అనుగుణంగా పోస్టులను ఎంపిక చేసుకుని నిర్ణీత గడువులో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.

# ప్రభుత్వ బోర్డు తొలిగింపు

## క్రిమినల్ కేసులు ఎక్కడ











**మొదటిపేజీ తరువాయి**

అక్రమార్కులు ఇచ్చే ముడుపులకు లొంగరా? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గారా అనే విషయం తేలాల్సి ఉంది ఏది ఏమైనా అక్రమార్కుల పై క్రిమినల్ కేసులు పెట్టి అక్రమ షెడ్డు ఎస్టీఎఫ్ చేత కూల్చివేసేంత శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్,మారుతి నగర్,సుదర్శన్ నగర్ కాలనీ,పాపిరెడ్డి కాలనీ లలో రోడ్డు లో 6B ప్రారంభంలో రెండు భవనాలను కలిపి ఐదు అంతస్తుల పైన అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారు రోడ్ నంబర్ 7A ప్రారంభంలో నరేష్ కిరాణా ఎదురుగా సెట్బ్యాక్స్ లేకుండా ఫైర్ అనుమతులు లేకుండా ఐదు అంతస్తుల పైన అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అలాగే సుదర్శన్ నగర్ కాలనీ నుండి చందానగర్ కొత్తగ వేస్తున్న అరబిందో రోడ్డు మార్గంలో హాల్మార్క్ ఆల్టస్ ఎదురుగా నిబంధనలు గాలికి వదిలేసి అక్రమంగా భవనాలు షెడ్డు లు నిర్మిస్తున్నారు.అలాగే మారుతి నగర్ లో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. బిగ్ బాస్కెట్ ఇవతల వైపు నాలుగు ఐదు అక్రమ కట్టడాలు టీ వనం వెనుక వైపు అక్రమ నిర్మాణాలు ఐదు ఆరు అంతస్తుల పైననే నిర్మాణాలు జరుపుతున్నారు అలాగే పిండి వంటలు ఎదురుగా వెనుక వైపు సైతం అక్రమ నిర్మాణాలు అధికంగా జరుగుతున్నాయి.కొండాపూర్‌లోని రాజరాజేశ్వరి కాలనీ, పోలీస్ కాలనీ రోడ్, పార్క్ అవెన్యూ కాలనీ, శ్రీరామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. గోదావరి మెస్ కు వెళ్లే రహదారి ప్రారంభంలో కుడి వైపున ఆకుపచ్చ బట్ట కట్టి నిర్మిస్తున్న భారీ భవనం ఆరు అంతస్తులకు పైగా నిర్మాణం కొనసాగుతోంది . నవ్య జ్యువెల్ సమీపంలో, శ్రీ దత్త నిలయం 4565/4F పక్కన, పార్క్ అవెన్యూ కాలనీ ఎదురుగా, లక్ష్మీ నివాస్ ఎదురుగా, ఆరంభం హోటల్ పక్కన, ఫిట్నెస్ స్టూడియో పక్కన కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నాయి.కేవలం మామూళ్లని ముట్టజెప్పి అవినీతి అధికారుల నోరు మూపించినా నిర్మాణ దారులు 150 గజాల స్థలంలో సెల్లార్ లతో పాటు నాలుగు అంతస్తుల భవనం పెంట్హౌస్,భారీ షెడ్డు లు అక్రమ నిర్మాణాలు వెంటనే తొలిగించాలని స్థానికులు కోరుతున్నారు




# టీజీఎస్పీడీసీఎల్‌లో భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 19 (సిరి న్యూస్):**

టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ మరియు వినియోగం గత సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా పెరిగినట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య మరియు గృహ రంగాల్లో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో సంస్థ నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తూ వినియోగదారుల అవసరాలను సమర్థవంతంగా తీరుస్తోందని అధికారులు తెలిపారు. 2026 ఆగస్టు 18న టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 11,057 మెగావాట్లు నమోదు కాగా, 210.98 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను విజయవంతంగా సరఫరా చేశారు. గత సంవత్సరం 2025 ఆగస్టు 18న నమోదైన 6,627 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ మరియు 132.20 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరాతో పోలిస్తే, ఈ ఏడాది ఏకంగా 4,430 మెగావాట్ల అదనపు డిమాండ్‌ను విజయవంతంగా నిర్వహించడంతో పాటు 78.78 మిలియన్ యూనిట్ల అదనపు విద్యుత్‌ను వినియోగదారులకు అందించడం విశేషం. అలాగే, జీహెచ్ఎంసీ పరిధిలో కూడా విద్యుత్ డిమాండ్ మరియు వినియోగం భారీగా పెరిగింది. 2026 ఆగస్టు 18న ఈ ప్రాంతంలో 3,893 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదు కాగా, 80.81 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా జరిగింది. గత సంవత్సరం ఇదే రోజున నమోదైన 2,981 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ మరియు 60.18 మిలియన్ యూనిట్ల సరఫరాతో పోలిస్తే, ఈ సంవత్సరం 912 మెగావాట్ల అదనపు డిమాండ్‌ను నిర్వహించడంతో పాటు 20.63 మిలియన్ యూనిట్ల అదనపు విద్యుత్‌ను సరఫరా చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంస్థ మౌలిక వసతుల అభివృద్ధి, సబ్‌స్టేషన్ల సామర్థ్య పెంపు, నెట్‌వర్క్ బలోపేతం, స్మార్ట్ టెక్నాలజీల వినియోగం వంటి చర్యలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ డిమాండ్ కొత్త రికార్డులను నమోదు చేస్తున్నప్పటికీ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా నిర్వహించి వినియోగదారులకు మరింత విశ్వసనీయమైన సేవలు అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# వచ్చే నెలలో హుజూర్‌నగర్ కాలనీ ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 19 :, సిరి న్యూస్**

హుజూర్‌నగర్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన 2,160 గృహాల హౌసింగ్ కాలనీని సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మిగిలిపోయిన పనులను సాధ్యమైనంత వరకు ఏడు నుంచి పది రోజుల్లో పూర్తి చేసి ప్రతీ ఇల్లు లబ్ధిదారులు వెంటనే నివాసం ఉండగలిగే స్థితిలో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవోలు, హౌసింగ్ శాఖ అధికారులు, ఇంజినీర్లు, ఇతర జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. హుజూర్‌నగర్ హౌసింగ్ కాలనీతోపాటు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్‌నగర్ హౌసింగ్ కాలనీ రాష్ట్రానికే ఆదర్శ గృహ నిర్మాణ ప్రాజెక్టుగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవానికి ముందు మొత్తం 2,160 ఇళ్లను ఇంటింటికీ సాంకేతికంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి తలుపులు, కిటికీలు సక్రమంగా ఉండటంతోపాటు విద్యుత్ సౌకర్యం, బాత్‌రూమ్‌లకు నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ సహా కనీస మౌలిక సదుపాయాలన్నీ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో పైరవీలకు, పక్షపాతానికి తావుండకూడదు. ఒక్క అనర్హుడికీ ఇల్లు దక్కకూడదు. అదే సమయంలో హుజూర్‌నగర్‌లో నిజంగా ఇల్లు లేని ఒక్క అర్హ కుటుంబం కూడా నష్టపోకూడదు అని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల నుంచి వచ్చే సిఫారసులను పరిశీలించవచ్చని, అయితే తుది ఎంపిక మాత్రం ప్రభుత్వ నిబంధనలు, అర్హత ప్రమాణాల ఆధారంగానే జరగాలని అధికారులకు సూచించారు. ఏళ్లతరబడి చేసిన కృషి, పెద్ద మొత్తంలో ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాలనీలో ప్రారంభోత్సవం అనంతరం చిన్నపాటి లోపాలు బయటపడినా ప్రాజెక్టు ప్రతిష్ఠ దెబ్బతింటుందని హెచ్చరించారు. అందువల్ల ప్రారంభోత్సవానికి ముందే ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా పరిశీలించి లోపాలను సరిచేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి యూకే, అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన అనంతరం సెప్టెంబర్ తొలి వారంలో కాలనీ ప్రారంభోత్సవం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు ఆగస్టు 24 ప్రాంతంలో హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి కాలనీని తుది పరిశీలన చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అప్రోచ్ రోడ్డు, పచ్చదనం, ప్రజావసరాలు, ఇతర సామూహిక సదుపాయాలను సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీలో ఇప్పటికే దాదాపు పది వేల అదనపు మొక్కలు నాటినట్లు, విస్తృతంగా పచ్చదనం పెంపొందిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. కాలనీలో ప్రతిపాదించిన పాఠశాల, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, సామూహిక మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ తదితర సదుపాయాల పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. సమీప వ్యవసాయ భూముల నుంచి వచ్చే నీటితో భవిష్యత్తులో కాలనీలో నీరు నిలవడం లేదా సీపేజ్ సమస్యలు తలెత్తకుండా అప్రోచ్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

# పదో తరగతి విద్యార్థులే ప్రిన్సిపాల్ హంతకులు!

**నల్లగొండ, ఆగస్టు 19 (సిరి న్యూస్):**



నల్లగొండ జిల్లా మల్లెపల్లిలో నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డి హత్య ఉదంతం రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఈ కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వివరాలు వెల్లడించారు. తాగుడు, ఇతర వ్యసనాలకు అలవాటు పడిన అదే పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులే జల్సాల కోసం ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇద్దరు నిందితులు మైనర్లు కావడంతో వారి పేర్లు, ఫోటోలను విడుదల చేయలేదు.

**హత్య జరిగిన తీరు ఇలా..**

ఈ నెల 11వ తేదీ సాయంత్రం ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డి స్కూల్ నుంచి స్కూటీపై ఇంటికి వచ్చారు. ముందు డోరు తీసి లోనికి వెళ్లిన ఆమె, ఇంటి వెనుక డోర్ కూడా తెరిచి ఉంచారు. ఫ్రెషప్ అయి బంధువులతో ఫోన్లో మాట్లాడుతుండగా.. తెరిచి ఉన్న వెనుక డోర్ ద్వారా ఇంట్లోకి వస్తున్న వారిని ఆమె గమనించారు. చేతులకు గ్లౌజులు, మొఖానికి మాస్క్ ధరించి ఉన్న వారిని చూసి 'బాబూ' అంటూ ఆమె పిలిచారు. అప్పటికే దొంగతనానికి వచ్చి, అవసరమైతే హత్య చేయాలనే పక్కా ప్లాన్‌తో ఉన్న ఆ విద్యార్థులు.. ఆమెపై కత్తితో విచక్షణా రహితంగా 27 పోట్లు పొడిచారు. ప్రిన్సిపాల్ మృతి చెందినట్లు నిర్ధారించుకున్నాక, బెడ్‌రూమ్‌లోని హ్యాండ్ బ్యాగ్ నుంచి రూ. 2,50,000 నగదు, ఆమె మొబైల్ ఫోన్ తీసుకుని వెనుక గోడ దూకి పరారయ్యారు. బయటికి వచ్చాక చేతి గ్లౌజులు, మాస్క్, ఫోన్‌ను అక్కడే చెట్ల వద్ద పడేసి, తాము వేసుకున్న రెడ్ షర్ట్‌లను మార్చుకుని స్కూల్ డ్రెస్సులు వేసుకుని గ్రామానికి వెళ్లిపోయారు. 12వ తేదీ ఉదయం రూపారెడ్డి భర్త రాజేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

**'బాబూ' అనే మాటతోనే మారిన దర్యాప్తు**

కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దించారు. హత్యకు ముందు రూపారెడ్డి బంధువుతో ఫోన్లో మాట్లాడుతున్నప్పుడు 'బాబూ' అని అనడం, వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ కావడాన్ని పోలీసులు కీలక క్లూగా తీసుకున్నారు. ఆ పదం గురు శిష్యుల బంధాన్ని, విద్యార్థుల ప్రమేయాన్ని సూచిస్తుందని భావించిన పోలీసులు.. నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులపై నిఘా పెట్టారు. కొంతమంది విద్యార్థుల ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజాలు బయటపడ్డాయి. సీసీ కెమెరాలకు దొరకకుండా మాస్కులు, గ్లౌజులతో పక్కాగా రెక్కీ నిర్వహించి మరీ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తేలింది. మైనర్ నిందితులను చట్టప్రకారం సంబంధిత జడ్జి ముందు హాజరుపరుస్తామని ఎస్పీ తెలిపారు. కేవలం పాఠశాలలకే బాధ్యత వదిలేయకుండా, పిల్లల తీరుతెన్నుల పట్ల తల్లిదండ్రులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ హితవు పలికారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన డీఎస్పీ శ్రీనివాసులు, పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

# రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ

- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.
- పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు.
- గత పదేళ్లలో రూ.900 కోట్ల రహదారి పనులు.. ప్రస్తుతం రూ.1,700 కోట్ల పనులు మంజూరు.
- ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి.
- ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ పూర్తి చేసేలా చర్యలు.
- సుల్తానాబాద్ బైపాస్ మంజూరుకు కృషి చేస్తాం.
- హెచ్‌ఏఎం విధానంలో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం కాంట్రాక్టర్ భాగస్వామ్యం.
- సుల్తానాబాద్ మండలంలో రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్‌ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి.





**డిడి9వార్త / పెద్దపల్లి ఆగష్టు 20:**

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో బుధవారం రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్‌ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తో కలిసి శంకుస్థాపన చేసారు. ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ఎమ్మెల్యే విజయరమణారావు ఎల్లప్పుడూ పెద్దపల్లి అభివృద్ధి గురించే ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.17 వేల కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత భారీ మొత్తంలో రహదారి పనులు చేపట్టడం లేదన్నారు. హెచ్‌ఏఎం విధానంలో ప్రభుత్వం 40 శాతం, కాంట్రాక్టర్ 60 శాతం నిధులు భరించే విధంగా పనులు చేపడుతున్నామని, నేడు శంకుస్థాపన చేసిన రహదారి పనులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పనులు వారం రోజుల్లోనే క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతాయని చెప్పారు.రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రమాదాల నివారణకు వాహనదారులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. రహదారులు సంక్షేమ పథకాలతో సమానంగా అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని మంత్రి అన్నారు. హైదరాబాద్ నుంచి రామగుండం వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై కేంద్ర మంత్రితో చర్చలు జరిపామని, ప్రతిపాదిత రహదారిలో సుల్తానాబాద్ బైపాస్‌ను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి సాగునీరు అందించడంతో రికార్డు స్థాయిలో సాగు నమోదైందని తెలిపారు. నెహ్రూ హయాంలో నిర్మించిన అనేక ప్రాజెక్టులు ఇప్పటికీ సురక్షితంగా ఉండి లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ విజయరమణారావు విక్రమార్కుడిలా ప్రజలు, రైతుల కోసం నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన మంత్రి పదవిని త్యాగం చేసి ఉద్యమానికి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు.గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కఠిన పరిస్థితుల్లోనూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తుమ్మల అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలు నిర్మిస్తున్నామని, ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇటీవల టిమ్స్ ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు విఫలమైన సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారం లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గోదావరి, కృష్ణా జలాల్లో రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి మరో 6 వేల ఎకరాల సాగు అవసరమని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్, స్ప్రింక్లర్, రుణమాఫీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించిందని, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు రైతుల నుంచి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో పెద్దపల్లి జిల్లాలో కేవలం రూ.900 కోట్ల విలువైన రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1,700 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు.ప్రభుత్వ విప్ విజయరమణారావు కృషితో పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త పోలీస్ స్టేషన్, అవసరమైన ప్రభుత్వ భవనాలు, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. రూ.1,700 కోట్ల రహదారి పనులతో రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను వేగంగా రవాణా చేసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో రైస్‌మిల్లులు అధికంగా ఉన్నందున గోదాముల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి కోతలు లేకుండా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి సంవత్సరంలో 3,500 ఇళ్లు మంజూరు చేయగా, ప్రస్తుతం మరో 2 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో మహిళలకు అందించిన పావలా వడ్డీ రుణాల పథకాన్ని విస్మరించారని, ప్రస్తుత ప్రభుత్వం వడ్డీలేని రుణాల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్–రామగుండం గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలో సుల్తానాబాద్ బైపాస్‌ను చేర్చేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ ..గత రెండున్నర సంవత్సరాల్లో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో సుమారు రూ.180 కోట్ల విలువైన హెచ్‌ఏఎం రహదారి పనులకు నేడు శంకుస్థాపన చేశామని అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో రూ.15 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూ.7.35 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, గంగారం, ఉషన్నపల్లి, పాండిల్ల గ్రామాల్లో రూ.17 కోట్లతో సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్‌గా విస్తరించే పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే పెద్దపల్లి బైపాస్ రహదారికి మంజూరు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.82 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. భూసేకరణకు అవసరమైన మరో రూ.27 కోట్లను ముఖ్యమంత్రి సహకారంతో త్వరలో విడుదల చేయిస్తామని, ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ రహదారిని పూర్తి చేసి ఆర్అండ్‌బీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.సుల్తానాబాద్ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున బైపాస్ రహదారి అత్యవసరమని ప్రభుత్వ విప్ తెలిపారు. రాజీవ్ రహదారి పరిధిలో సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి అవకాశం ఉందని, భూసేకరణ పూర్తి చేయాల్సి ఉందన్నారు. సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి ఆర్అండ్‌బీ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.పెద్దపల్లి నియోజకవర్గానికి కేంద్ర గ్రాంట్లు, నాన్‌ప్లాన్ నిధుల కింద అనేక రహదారులు మంజూరయ్యాయని విజయరమణారావు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా 40 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, 11 పీఏసీఎస్‌ల సమన్వయంతో నాబార్డ్ రుణం ద్వారా మరో 15 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అనుమతులు మంజూరై పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.ఒక్క పంట కాలంలోనే పెద్దపల్లి నియోజకవర్గం నుంచి 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు చేసి పది రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేశామని అన్నారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం, 5 వేల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, సుల్తానాబాద్‌లో కొత్త ఐబీ అతిథి గృహం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయాలని కోరారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గానికి మరిన్ని హెచ్‌ఏఎం రహదారులు మంజూరు చేయాలని ఆర్అండ్‌బీ మంత్రిని కోరారు. హైదరాబాద్–రామగుండం రహదారి నిర్వహణ సక్రమంగా లేదని, ఈ రహదారిని విస్తరించడంతో పాటు అవసరమైతే కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, గోదావరిఖని డిప్యూటీ మేయర్ పారుపల్లి ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు భారీ ఊరట...

- రేగా కాంతారావు గారి పైన ముంధే కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్ర అని ఖండించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం...
- హైకోర్టులో బీ.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మీద సరైన సాక్షాధారాలు లేవని కేసు కుట్టి వేత.. *
- పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన లైంగిక వేధింపుల కేసును కొట్టివేసిన గౌరవ తెలంగాణ హైకోర్టు
- తనపై తప్పుడు కేసు నమోదు చేశారన్న రేగా కాంతారావు వాదనతో ఏకీభవించిన హైకోర్టు

**అశ్వరావుపేట:ఆగస్టు 19( డిడి 9 వార్త)**



ప్రభుత్వ మాజీ వీప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు గారి పైన కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలో భాగం గా నమోదు అయ్యిన కేసునీ కొట్టి వేస్తూ తీర్పు వెల్లడించిన గౌరవ హైకోర్టు .ఈ సంధర్బంగ సోయం వీరభద్రం మట్లడుతు ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన అంతిమ విజయం ధర్మానిదే అని రుజువు అయిందని ఆయన పేర్కొన్నారు నిత్యం ప్రజల కోసం ఆరాట పడుతూ ప్రజాసంక్షేమం కోసం పరితపిస్తూ కష్ట కాలంలో నేనున్నానంటూ ప్రజలతో మమేకమై వారికి అండగా నిలబడే వ్యక్తిపై బురద చల్లాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని సరైన సమయంలో వారికి బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు .రేగా గారి పైన రాజకీయంగా ఎధురుక్కోనలేక తప్పుడు కేసులో ఇరికించారు అని అంతిమంగా న్యాయస్థానం లో న్యాయం గెలిచింది న్యాయస్థానం మీద గౌరవం ఉంచడంతో నేడు కడిగిన ముత్యం వలే రేగా కాంతారావు బయటకు వచ్చారు అని సోయం వీరభద్రం అన్నారు.తెలంగాణ హైకోర్టు తీర్పుతో నిజమే గెలిచింధి అని జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం సంతోషం వ్యక్తం పరిచారు .

## 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

**డిడి9వార్త / రామగుండం ఆగష్టు 20:**



ఈరోజు స్థానిక ఫోటో భవన్ లో 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలలో ముందు కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల సమర్పించి తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జెండా ఆవిష్కరణ ఇద్దరు సీనియర్ ఫోటోగ్రాఫర్లు కొండ శ్రీశైలం, గడ్డం బ్రహ్మచారి దంపతులకు శాలువాతో,సన్మాన పత్రంతో, పట్టుబట్టలతో ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం ప్రపంచ ఫోటోగ్రఫీ డే కేకు ను కట్ చేసి చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులు శనగరపు మల్లేష్ ,దుస్సా మహేష్, రామగిరి శ్రీనివాస్ కన్వీనర్ ఎలగందుల శ్రీనివాస్, బండారి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఆరెల్లి శ్రీధర్ గౌడ్ , గట్టు భీష్మ కుమార్ గౌడ్, కోడి రామకృష్ణ, ములుకుంట్ల శ్రీనివాస్, రెడ్డి శ్యాంప్రసాద్, తిప్పారపు కుమార్, చిప్ప కుమార్, నస్పూరి రమేష్, గడమల్ల రఘు ,దాగం రాకేష్, మోర విక్రమ్, దాసరి కిరణ్, మమత, లలిత, రెడ్డి రోజా రాణి, శైలజ, ఎర్ర పవన్ కళ్యాణ్ లతో పాటు సీనియర్ ఫోటోగ్రాఫర్లు మరియు అసోసియేషన్ సభ్యులు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శతాబ్ది అసోసియేషన్ సభ్యులను గౌరవంగా సత్కరించడం జరిగింది.

## ఆధునిక శాస్త్రీయ పద్ధతులతో వ్యవసాయాభివృద్ధి సాధ్యం

**చర్ల, ఆగస్టు 19 (డిడి 9 వార్త )**

చర్ల మండలానికి చెందిన ఆవుల శివ ప్రసాద్ కు వ్యవసాయ రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు గాను ప్రతిష్టాత్మకమైన కాంస్య పతకం లభించింది. హైదరాబాద్ లోని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ మేనేజ్ మెంట్ (మేనేజ్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్ పుట్ డీలర్స్(డేసి)కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ పురస్కారం అందుకున్నారు. వ్యవసాయ విస్తరణ సేవలు, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల శాస్త్రీయ వినియోగం వంటి అంశాలపై నిర్వహించిన శిక్షణలో శివ ప్రసాద్ ఎంతో ఆసక్తి, ప్రతిభ కనపరిచి చురుకుగా పాల్గొన్నారు. శిక్షణలో కనబరిచిన ఉత్తమ పనితీరుకు గుర్తింపుగా ఆయనకు కాంస్య పతకం లభించింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ఆవుల శివ ప్రసాద్ కాంస్య పతకం అందుకున్నారు. ఈ పురస్కారం తనకు ఎంతో ఆనందాన్ని, మరింత బాధ్యతను కలిగించిందని ఆయన తెలిపారు. మేనేజ్ లో పొందిన శిక్షణ ద్వారా వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక అంశాలపై తనకు మరింత అవగాహన పెరిగిందని, ఈ జ్ఞానాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా వినియోగిస్తూ వ్యవసాయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శివ ప్రసాద్ తెలిపారు. శివ ప్రసాద్ కు కాంస్య పతకం లభించడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రులు, వ్యవసాయ శాఖ అధికారులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం చర్ల ప్రాంతానికి, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.



# అర్జీ-1ఏరియా వర్క్‌షాప్ సందర్శించిన కేంగర్ల మల్లయ్య

**డిడి9వార్త / రామగుండం ఆగష్టు 20:**

టిజిబికేఎస్,బాయిబాట కార్యక్రమంలో భాగంగా అర్జీ–1 ఏరియా, ఏరియా వర్క్‌షాప్‌ను తెలంగాణ బొగ్గుగని కార్మిక సమాఖ్య (టీజీబీకేఎస్ ) వ్యవస్థాపక కన్వీనర్ కేంగర్ల మల్లయ్య సందర్శించారు.ఈ సందర్భంగా తెలంగాణ బొగ్గుగని కార్మిక సమాఖ్య అధ్యక్షుడు కేంగర్ల మల్లన్న మాట్లాడుతూ, నాడు అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ , ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి,ల కాలపరిమితి మరో నెల రోజుల్లో ముగియనున్నప్పటికీ, కార్మికులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని విమర్శించారు.సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంత ఇంటి పథకం, అలాగే పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ మాఫీ వంటి అంశాలపై గత రెండు సంవత్సరాలుగా కార్మికులు ఎదురుచూస్తున్నప్పటికీ నిరాశే మిగిలిందన్నారు.అదేవిధంగా ఏరియా వర్క్‌షాప్‌లో అనేక సమస్యలు తాండవిస్తు న్నాయని, క్యాంటీన్‌లో కార్మికులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించడం లేదని తెలిపారు.నాడు బిఐఎఫ్ఆర్,పరిస్థితికి చేరుకున్న సింగరేణిని కార్మికులు ఐక్యంగా, కష్టపడి పనిచేసి నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకొచ్చారని మల్లన్న గుర్తు చేశారు. అయితే నేడు కార్మికులకు కనీస అవసరమైన పీపీఈ,కిట్లు, పని ముట్లు, ఇతర భద్రతా సామగ్రి కొనుగోలు



చేయడానికి కూడా డబ్బులు లేవనే కారణాలతో కంపెనీ కాలయాపన చేస్తోందని ఆరోపించారు.కార్మికుల భద్రత, సంక్షేమం, హక్కుల విషయంలో యాజమాన్యం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని టీజీబీకేఎస్, డిమాండ్ చేసింది.ఈ బాయిబాట కార్యక్రమంలో టీజీబీకేఎస్,నాయకులు ముదిగిరి మల్లేష్, నరసింహస్వామి, చిగురుపల్లి మహేష్, శ్యామ్ కోరుకొప్పుల, తాండ్ర సత్యనారాయణ, శ్రీను అల్లాడి, కోట శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా ఐటీడీఏ పీవో బి. రాహుల్ జన్మదిన వేడుకలు

**భద్రాచలం , ఆగష్టు 19 (డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమం, అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ 33వ జన్మదిన వేడుకలను ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో పీవో బి. రాహుల్ కేక్ కట్ చేశారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఆయనకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పీవో రాహుల్ గిరిజన సంక్షేమం కోసం చేస్తున్న కృషిని అధికారులు అభినందించారు. గిరిజన సంక్షేమ పథకాల అమలులో భద్రాచలం ఐటీడీఏకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు గిరిజనుల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత కల్పించేందుకు పీవో రాహుల్ చేస్తున్న కృషిని అధికారులు కొనియాడారు. గిరిజన మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే లక్ష్యంతో 'భద్రగిరి మార్ట్ ' ఏర్పాటుకు కృషి చేయడం, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు



చర్యలు తీసుకోవడం, కోయ భాష, ఆదివాసీ సంస్కృతికి ప్రాధాన్యత కల్పించడం వంటి కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ , ఎస్ డీసీ ఆనంద్ కుమార్ , ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏడీఎంహెచ్ వో సైదులు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన ఈశ్వితకు ఘన సన్మానం

**గుండాల, ఆగస్టు 19 (డిడి 9 వార్త).**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం గుండాల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుండెబోయిన లక్ష్మీనారాయణ గారి కుమార్తె గుండెబోయిన ఈశ్విత ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన కరాటే పోటీల్లో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన సందర్భంగా గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊకే బుచ్చయ్య ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఊకే బుచ్చయ్య మాట్లాడుతూ.. చిన్నారి ఈశ్విత ఇంత చిన్న వయసులోనే ప్రతిభను చాటుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం గుండాల మండలానికే కాకుండా పినపాక నియోజకవర్గానికి గర్వకారణమని అన్నారు. ఈశ్వితను



ప్రోత్సహిస్తూ, ఆమెకు అండగా నిలిచిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 1,212 మంది పాల్గొన్న కరాటే పోటీల్లో ఇంత చిన్న వయసులో ధైర్యంగా పాల్గొని తన ప్రతిభను నిరూపించు కోవడం అభినందనీయమని బుచ్చయ్య అన్నారు. ఈశ్వితలోని పట్టుదల, ఆత్మవిశ్వాసం, ధైర్యం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఈశ్విత మరెన్నో విజయాలు సాధించి గుండాల మండలానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చిన్నారి ఈశ్విత ప్రతిభను మరింతగా ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఊకే బుచ్చయ్య హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రమేష్, ఎస్.కె. కాశీం, పల్లపు రాజేష్, నూనావత్ రవి, బానోత్ నరేందర్, గడ్డం రాజేష్, తిర్రి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు భారీ ఊరట..

- **సరైన సాక్ష్యాధారాలు లేవని కేసు కొట్టివేసిన కోర్టు.**
- **"సత్యమేవ జయతే" అంటూ సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు.**

**మణుగూరు.ఆగస్టు 19 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పై పెట్టిన కేసులో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో న్యాయస్థానం ఈ కేసును కొట్టివేస్తూ తీర్పు వెల్లడించిన సందర్భంలో పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. తమ నాయకుడిపై పెట్టిన అక్రమ కేసులు నిరాధారమైనవని తేలడంతో మణుగూరు పట్టణం లోని తెలంగాణ భవన్ నుండి పూల మార్కెట్, అక్కడి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బాణాసంచా కాలుస్తూ,సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి "సత్యమేవ జయతే" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎవరు ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసినా అంతిమ విజయం ధర్మానిదే అని రుజువు అయిందని పేర్కొన్నారు. నిత్యం ప్రజల కోసం ఆరాటపడుతూ, ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ కష్ట కాలంలో నేనున్నా అంటూ ప్రజలతో మమేకం అయి, వారికి అండగా నిలబడే వ్యక్తిపై బురద జల్లాలని చూస్తే



ప్రజలు చూస్తూ ఊరుకోరని సరైన సమయంలో వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# జ్ఞాపకాలకు జీవంపోసేకెమెరా కలకు ఘన సన్మానం..

## వెంకటాపురంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు..

**ఆగస్టు19 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్, గౌరవ అధ్యక్షులు వలుస రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్పందన ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు శ్రీరాముల సదాశివ ప్రసాద్ (చంద్రకళ) ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లను పట్టు శాలువాలతో ఘనంగా



సన్మానించి, అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఫోటోగ్రఫీ రంగంలో సేవలందిస్తున్న ఫోటోగ్రాఫర్లను అభినందిస్తూ, ఫోటోగ్రఫీ అనేది మధురమైన జ్ఞాపకాలను శాశ్వతంగా పదిలపరిచే అద్భుతమైన కళ అని పేర్కొన్నారు. స్పందన ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు చంద్రకళ మాట్లాడుతూ, తనను మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఫోటోగ్రాఫర్ మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం అందరి సహకారంతో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాగం సాంబశివరావు, ఉపాధ్యక్షులు దారిశెట్టి నాగేశ్వరరావు, వంకాయల రాము, గౌరవ సలహాదారులు మాటూరి సతీష్, బొల్లె నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కుప్ప సాంబశివరావు, కోశాధికారి బంధ రవి, ప్రచార కార్యదర్శి వల్లి బన్నీ, కార్యవర్గ సభ్యులు చెన్నం రాజు, ప్రసాద్, సంగం సాయి, అశోక్, కిషోర్ తదితర ఫోటోగ్రాఫర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ ఖాతా నుంచి రూ.1.26 లక్షలు 'గాయబ్'!

**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 19(డీడీ9 వార్త) :**

కష్టపడి దాచుకున్న సొమ్ము కళ్లముందే మాయమవ్వడంతో ఆ ఖాతాదారుడు దిగ్భ్రాంతికి గురయ్యాడు. బ్యాంకు ఖాతా నుంచి పైసా పైసా పోగుచేసుకున్న డబ్బు ఒక్కసారిగా ఖాళీ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆస్పత్రి పాలైన ఘటన నిజామాబాద్ నగరంలో వెలుగు చూసింది. బాధితుడు, స్థానికుల కథనం ప్రకారం... నిజామాబాద్ పట్టణానికి చెందిన సోమరిపేట స్వామికి స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌లో పొదుపు ఖాతా ఉంది. ఈ క్రమంలో తన ప్రమేయం లేకుండానే ఖాతా నుంచి రూ.1.26 లక్షలు మాయమైనట్లు ఆయన గుర్తించారు. తన ప్రమేయం లేకుండా అంత పెద్ద మొత్తంలో డబ్బులు ఎలా కట్ అయ్యాయో తెలియక స్వామి తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కష్టార్జితం మాయమైందన్న బాధతో ఆయన ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. గమనించిన మిత్రులు ఆయనను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కాగా, ఈ అక్రమ లావాదేవీపై బాధితుడు స్వామి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఖాతా నుంచి మాయమైన రూ.1.26 లక్షలను తిరిగి ఇప్పించడంతో పాటు ఈ మోసానికి పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

# జీవో 95 రద్దు చేయాలి

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై టీఆర్వీ రాస్తారోకో



**జనగామ,ఆగస్టు19(డిడి 9వార్త )బ్యూరో**

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఆర్వీ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థి, యువజన నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. టీఆర్వీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు వెంపటి అజయ్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే జీవో 95ను రద్దు చేయాలని, శక్తి స్కీమ్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా యూత్ అధ్యక్షుడు పిట్టల సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్వీ నాయకులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలల బంద్ ను విజయవంతం చేయండి




**భద్రాచలం, ఆగస్టు 19 (డిడి9 వార్త)**

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండా, వారి భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకోవడాన్ని నిరసిస్తూ రేపు నిర్వహించనున్న పాలిటెక్నిక్ కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ పిలుపునిచ్చారు. జీవో నంబర్ 97ను రద్దు చేయాలని, శక్తి స్కీంను ఉపసంహరించాలని, పాలిటెక్నిక్ విద్యార్థులను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి అనుసంధానించవద్దని, విద్యార్థి సంఘాలతో చర్చించిన తర్వాతే విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, ల్యాబొరేటరీలు, అధ్యాపకులు, హాస్టళ్లు, స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. బంద్ లో విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సాయికిరణ్ , ప్రదీప్ , వంశీ, సృజన్ , కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధర్మం ఓడింది.. ధర్మం గెలిచింది

## ఏరియా టి.బి.జి.కె.యస్. వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు.

**మణుగూరు.ఆగస్టు 19 (డి డి 9వార్త)**



అధర్మానికి ఎంతటి బలం ఉన్నా అది శాశ్వతం కాదని, ధర్మానికి ఎన్ని పరీక్షలు ఎదురైనా చివరికి ధర్మమే విజయం సాధిస్తుందనేది రేగా కాంతారావు పై నమోదైన కేసులో వెలువడిన న్యాయస్థాన తీర్పుతో మరోసారి రుజువైందని మణుగూరు ఏరియా టి.బి.జి.కె.యస్. వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పై నమోదైన కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగిన రేగా కాంతారావు పై నమోదైన కేసు విషయంలో వచ్చిన తీర్పు సత్యాన్ని, న్యాయాన్ని శాశ్వతంగా అణచివేయడం ఎవరి వల్లా సాధ్యం కాదనే విషయాన్ని స్పష్టం చేసిందన్నారు. అధికారం, అంగబలం, ఆర్థిక బలం కంటే ధర్మబలమే గొప్పదని నాగేల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ధర్మాన్ని నమ్ముకుని ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా రేగా కాంతారావు ఎన్ని అవరోధాలు ఎదురైనా తన నమ్మకాలను విడిచిపెట్టకుండా ముందుకు సాగుతున్నారని అన్నారు. "ధర్మాన్ని కాపాడితే ధర్మమే మనల్ని కాపాడుతుంది" అనే నమ్మకానికి రేగా కాంతారావు పై కేసు కొట్టివేత మరో ఉదాహరణగా నిలిచిందన్నారు. న్యాయస్థానం తీర్పు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, సత్యం మరియు న్యాయం కోసం నిలబడే ప్రతి ఒక్కరికీ ఈ తీర్పు నైతిక బలాన్ని అందిస్తుందని నాగేల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. చివరికి ఎంతటి అధికారం, అంగబలం, అడ్డంకులు ఎదురైనా సత్యం–ధర్మం ముందు అవన్నీ తలవంచక తప్పదని, ఈ తీర్పు మరోసారి నిరూపించిందని ఆయన అన్నారు.

# ఫోటో.. ఒక జ్ఞాపకం కాదు.. చరిత్రకు సాక్ష్యం

## కావేటి నాగార్జున

**కూకట్ పల్లి, ఆగస్ట్ 19, డీడీ9 వార్త:**



ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక క్షణాన్ని కెమెరాలో బంధించే కళ మాత్రమే కాదని, సమాజంలో జరుగుతున్న ప్రతి ముఖ్యమైన ఘటనకు చారిత్రక సాక్ష్యంగా నిలిచే శక్తివంతమైన మాధ్యమమని 249వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆయన ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలు, సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక మార్పులు, ప్రజా ఉద్యమాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఒక ఫోటో వెనుక ఒక కథ ఉంటుందని, ఒక సంఘటనకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచే ఫోటో భవిష్యత్ తరాలకు అప్పటి పరిస్థితులను తెలియజేస్తుందని నాగార్జున అన్నారు. సమాజం కోసం పనిచేస్తున్న ఫోటోగ్రాఫర్ల సేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్




**భద్రాచలం, ఆగస్టు 19 (డిడి9 వార్త )**

మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని భద్రాచలాన్ని అందించాలని ఐటీడీఏ పీవో రాహుల్ పిలుపునిచ్చారు. భద్రాచలం పాత మార్కెట్ సెంటర్ లోని భద్రాద్రి గిరిజన మార్ట్ ప్రాంగణంలో బుధవారం గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని పీఓ సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని, అవి ఆరోగ్యంగా పెరిగేలా నిరంతరం సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతుల్యత తోపాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సెక్రటరీ భూక్యా రంజిత్ నాయక్ , ట్రెజరర్ ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి, గొల్ల భూపతిరావు, జి. రాజారెడ్డి, గంగాధర వీరయ్య, కృష్ణార్జునరావు, డాక్టర్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు జనగామ క్రీడాకారులు




**జనగామ ఆగష్టు 19(డిడి 9వార్త)బ్యూరో**

జనగామ జిల్లాస్థాయి రోప్ స్కిప్పింగ్ ఎంపిక పోటీలు జనగామలోని సేజ్ హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. జనగామ జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటారు. వయస్సు విభాగాల వారీగా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 23న జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జనగామ జిల్లా తరపున రాష్ట్రస్థాయిలో పోటీపడనున్నారు.

### క్రీడలతో శారీరక దృఢత్వం

సేజ్ హైస్కూల్ కరస్పాండెంట్ వాదిరెడ్డి రోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రోప్ స్కిప్పింగ్‌తో విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు వేగం, ఏకాగ్రత, క్రమశిక్షణ, సమన్వయం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి క్రీడా మైదానం, అవసరమైన సౌకర్యాలు కల్పించిన సేజ్ హైస్కూల్ యాజమాన్యానికి అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు ఆరుట్ల శోభ, అధ్యక్షుడు పాలమాకుల కుమార్, చైర్మన్ బొల్లం మణికంఠ (అజయ్), కరస్పాండెంట్ వాదిరెడ్డి రోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్, కోచ్‌లు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# మంగపేట పీహెచ్ సీలో రక్తదాన శిబిరం



**మంగపేట ఆగస్టు19 డీడీ9 వార్త**

మంగపేట మండల ఎరువుల వ్యాపారుల సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు బుధవారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సంఘం సభ్యులు జి. శేఖర్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ క్రాంతి పర్యవేక్షణలో డాక్టర్ అఖిలతో పాటు మంగపేట పీహెచ్ సీ వైద్య సిబ్బంది, సామాజిక ఆరోగ్య కేంద్రం రక్తనిధి కేంద్రం పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. మొత్తం 15 మంది రక్తదానం చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి ఉపయోగపడేలా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వాహకులు అభినందించారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడవచ్చని వైద్య సిబ్బంది తెలిపారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, SIR ప్రక్రియపై విస్తృత చర్చ..

- **తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ (PAC) సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు.ఆగస్టు 19(డి డి 9వార్త)**

ఖమ్మంలోని DCC కార్యాలయం (సంజీవరెడ్డి భవన్) లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ (PAC) సమావేశం బుధవారం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, ఏఐసీసీ సభ్యులు సచిన్ సావంత్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవీ ప్రసన్న, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు.అలాగే SIR (Special Intensive Revision) ప్రక్రియపై పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయాలని నిర్ణయించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఓటర్ల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ SIR ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని సూచించారు.ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం అయ్యేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సచిన్ సావంత్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.




# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి

- **ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి.**
- **ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకు పోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సివిల్ రైట్స్ డేను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి నెల గ్రామ స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే హాజరుకాకుండా తహశీల్దార్లు, ఎస్ఐలు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ది చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ ఎస్టీల భూ సమస్యలకు సంబందించిన కేసులను పరిశీలించి సత్వర న్యాయం చేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ ల పై దాడులను అరికట్టడంలో పూర్తిగా సహకరించాలని, క్రైమ్ రేట్ తగ్గేలా , పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని లేని యెడల కమిషన్ చర్యలకు సిఫారస్సు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కుల సంఘాలు , సభ్యులు పలు సమస్యలపై కమిషన్ కి వివరించారు. ఎస్సి, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నేరుగా అందేందుకు వివిధ సంఘాలు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు రావడం, సమీక్ష జరపడం సంతోషంగా ఉందని, చైర్మన్ సూచనలు, సలహాలతో తాము ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి పోలీసు శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని, కమీషన్ చైర్మన్ సూచించిన సలహాలు, సూచనలను తప్పక పాటిస్తామని తెలిపారు. అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మి నారాయణ, ఏ ఎస్ పి ఏటూరు నాగారం మనన్ భట్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఆర్ ఓ రవి కుమార్, ఎస్సి అభివృద్ధి అధికారి కొమురయ్య, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీల అట్రాసిటీ కమిటీ సభ్యులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపూర్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

**బాన్సువాడ, ఆగస్టు 19(డిడి9 వార్త):**

బీర్కూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామాన్ని ఎంపీవో మహిబూబ్ సందర్శించి గ్రామంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.నిర్మాణంలో ఉన్న బోర్‌వెల్ రీచార్జ్ పిట్స్ పనులను పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.అనంతరం గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్,




అంగన్‌వాడీ కేంద్రం, మంచినీటి ట్యాంకులను పరిశీలించారు.ఆయా కేంద్రాల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకుని, సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేశారు.అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శికి ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామంలో నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# గిరిజనుల ఆత్మనిర్భరతే ధ్యేయంగా ...

- **ప్రతి చేతికీ ఉపాధి అందిస్తూ... ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నం - ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...**

**అశ్వరావుపేట:ఆగస్టు19(డిడి 9వార్త)**

అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం గ్రామం నందు చెస్ట్ ఎన్జీఓ మరియు నాబార్డ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రైబ్స్ ప్రాజెక్ట్ గిరిజన కుటుంబాలకు జీవనోపాధి సహాయం మరియు పత్రాల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ★ ముఖ్య అతిథిగా పాల్గొని, ★స్థిరమైన జీవనోపాధి – మెరుగైన రేపటి కోసం రూపొందించిన వివిధ రకాల యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 301 గిరిజన ప్రత్యక్ష లబ్ధిదారుల కుటుంబాలకు ఆత్మనిర్భరత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు. గిరిజనుల అభివృద్ధే ధ్యేయంగా మేకల పెంపకం, పాడి యూనిట్లు, కుట్టు మిషన్లు, కిరాణా & పాన్ షాపులు, కౌజు పిట్టల పెంపకం, విస్తరాకులు/పత్రాల తయారీ, తేనెటీగల పెంపకం మరియు వెదురు వస్తువుల తయారీ వంటి విభిన్న జీవనోపాధి మార్గాలను అందించడం అభినందనీయమన్నారు. ఏ ఒక్క గిరిజన కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఉపాధికి దూరం కాకూడదన్నదే తమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ఉపాధి యూనిట్లు గిరిజనుల రోజువారీ ఆర్థిక జీవితాన్ని మెరుగుపరిచి, వారు సమాజంలో సొంత కాళ్ళపై నిలబడి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు,భవిష్యత్ తరాల సమగ్ర వికాసానికి, గిరిజనాభివృద్ధికి మేలు చేకూర్చే ఇలాంటి మరిన్ని వినూత్న సామాజిక మరియు ఆర్థిక సహాయ కార్యక్రమాలను నియోజకవర్గంలో నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో CHESTD NGO ప్రతినిధులు, నాబార్డ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గిరిజన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...



# కళాశాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

- ప్రతిరోజు మెనూ సక్రమంగా అమలు చేయాలి
- భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

**భద్రాచలం, ఆగస్టు 19 (డిడి9 వార్త)**

కళాశాల పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట సూచించారు. విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని సమయానుకూలంగా వేడిగా ఉన్నప్పుడే అందించాలని ఆదేశించారు. భద్రాచలం పట్టణంలోని మదర్ థెరిసా ప్రాంగణంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ కళాశాలను బుధవారం సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, డార్మెటరీలు, స్టోర్ రూమ్ , డైనింగ్ హాల్ , టాయిలెట్లు, వంటశాల, కళాశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం కొద్దిసేపు లెక్చరర్ గా వ్యవహరించి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి విద్యార్థినుల విద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ, గిరిజన గ్రామాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థినులు చదువుపైనే పూర్తి దృష్టి సారించాలని సూచించారు. సెల్ ఫోన్లలో చాటింగ్ , మెసేజ్‌లు పంపడం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులతోపాటు తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాలికల కళాశాల కావడంతో బయటి వ్యక్తులు ఎవరూ లోపలికి రాకుండా వాచ్ మన్ 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా ప్రిన్సిపాల్ , వార్డెన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థినులు అనుమతి లేకుండా కళాశాల నుంచి బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. కళాశాలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా అవుతోందని, వర్షాకాలంలో నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రిన్సిపాల్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ వెంటనే ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు ఫోన్ చేసి నీటిని ఎప్పటికప్పుడు పరీక్షించాలని ఆదేశించారు. అవసరమైతే ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , వార్డెన్ , అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ ఉద్యోగం పేరుతో రూ.లక్ష మోసం

- ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు తీసుకున్న నిందితుడు అరెస్ట్
- రిమాండ్‌కు తరలింపు:

**డిడి9 వార్త గుడిహత్నూర్:**

పోస్టల్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.1 లక్ష తీసుకుని మోసానికి పాల్పడిన వ్యక్తిపై గుడిహత్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్ తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. మన్నూర్ గ్రామానికి చెందిన భూరే స్వప్నిల్‌కు అదే గ్రామానికి చెందిన పడ్ రాజు పోస్టల్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. ఇందుకోసం రూ.1 లక్ష ఇవ్వాలని కోరడంతో, బాధితుడు 11-05-2018న తన తల్లి తేజమ్మ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతా నుంచి నిందితుడి ఖాతాకు రూ.1 లక్ష బదిలీ చేశాడు. అయితే డబ్బులు తీసుకున్నప్పటికీ ఉద్యోగం ఇప్పించకుండా, నగదును తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు.దీంతో గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 231/2026, సెక్షన్ 420 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు పడ్ రాజు, తండ్రి లేట్ రఘునాథ్, మన్నూర్ గ్రామాన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే మధ్యవర్తులు, వ్యక్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. ఉద్యోగ నియామకాల విషయంలో అధికారిక నోటిఫికేషన్లు, ప్రభుత్వ నియామక ప్రక్రియను మాత్రమే విశ్వసించాలని సూచించారు.ఈ కేసు దర్యాప్తులో గుడిహత్నూర్ ఎస్సై ఎల్. శ్రీకాంత్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్

**బాన్సువాడ, ఆగస్టు 19(డిడి9 వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్ఎఫ్–డీఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కోటగిరి మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పీడీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాల్‌రాజ్, డీఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జీవన్ రాథోడ్ మాట్లాడుతూ..యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కిల్ యూనివర్సిటీ పేరుతో పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులను స్కిల్ పాలసీలో చేర్చి, ఐటీఐతో సమానంగా పరిగణించేలా జీవో నెంబర్ 97ను తీసుకురావడం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని ఆరోపించారు. మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సు సాంకేతిక విద్యకు సంబంధించినదని, దానిని లేబర్ యాక్టివిటీ పరిధిలోకి తీసుకురావడం సరికాదన్నారు.పాలిసెట్ ద్వారా ప్రవేశం పొందే డిప్లొమా కోర్సును స్కిల్ పాలసీలోకి మార్చకుండా, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ఎస్బిటిఈటీ ను బలోపేతం చేసి, స్కిల్ పాలసీని వెనక్కి తీసుకోవడంతో పాటు జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయి కుమార్, డివిజన్ నాయకులు ఉదయ్, డీఎస్ఎఫ్ఐ నాయకులు జాదవ్ ప్రణయ్ పాల్గొన్నారు.ర్యాలీకి సామాజిక సేవా కార్యకర్త తోట శ్రీకాంత్ మద్దతుగా పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**బాన్సువాడ, ఆగస్టు 19(డిడి9 వార్త):**

ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా బీర్కూర్ మండలంలో ఫోటోగ్రఫీ రంగంలో సేవలందిస్తున్న ఫోటోగ్రాఫర్లను బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మండలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ కొప్పుల గంగాధర్‌తో పాటు ఫోటోగ్రాఫర్లు నగేష్ యాదవ్, సతీష్‌లను లయన్స్ క్లబ్ సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందించారు.సమాజంలో జరిగే ముఖ్యమైన సంఘటనలను ఫోటోల రూపంలో భద్రపరుస్తూ ప్రజలకు సమాచారాన్ని అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ మేకల విఠల్, లయన్ సభ్యులు మేరు భరత్, సతీష్ యాదవ్, పరచు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ ఫేజ్-2పై కాంగ్రెస్ నేతల సమావేశం

**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 19(డిడి9 వార్త):**



ఎస్ఐఆర్ ఫేజ్-2లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన నేపథ్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిజామాబాద్ పట్టణంలోని ఎంకే గార్డెన్స్‌లో నిర్వహించారు.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని అన్నారు.ఎస్ఐఆర్ ఫేజ్-2లో విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలను కలిపి సుమారు 1.50 లక్షల ఓట్లు ముసాయిదా జాబితాలో గల్లంతైనట్లు గుర్తించామని తెలిపారు.బూత్ స్థాయిలో గల్లంతైన ఓట్ల వివరాలను పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు తిరిగి జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామం, పోలింగ్ బూత్ పరిధిలో నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఓటరు పేరు జాబితా నుంచి ఎందుకు తొలగించబడిందో పరిశీలించి, అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా అవసరమైన ప్రక్రియను పూర్తి చేయించాలన్నారు.ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని బూత్ స్థాయిలో ఓటర్లను సంప్రదించి జాబితాలో పేర్లు ఉన్నాయా లేదా పరిశీలించాలని సూచించారు.అర్హులైన పౌరుల పేర్లు ఎలాంటి కారణంతోనూ ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని షబ్బీర్ అలీ అన్నారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించి, అవసరమైన పత్రాలు, అభ్యంతరాలు, దరఖాస్తుల విషయంలో సహకరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.సమావేశంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి, ఎమ్మెల్యే మదన్ మోహన్, సునీల్ రెడ్డి, వినయ్ రెడ్డి, యూసుఫ్ అలీ, కాసుల బాలరాజ్, అరికెల నరసరెడ్డి, ఆకుల లలిత, కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు మనాల మోహన్ రెడ్డి, ఇరవత్రి అనిల్, కేశ వేణు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి: తొడసం దౌలత్ రావు



**డిడి 9 వార్త గుడిహత్నూర్:**

మండలంలోని తోషం గ్రామంలో బుధవారం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు ముఖ్యఅతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తొడసం దౌలత్ రావు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిత్యావసర సరుకులు పొందేందుకు మరింత ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు నిరంతరం కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జి పి ఓ మహేష్ మల్యాల కరుణాకర్ ఆడే జైపాల్ సెడ్మకి భీంరావు మహ్మద్ షాహీద్ మజీద్ రాచర్ల సత్యనారాయణ బండారి సతీష్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పీఏసీ సమావేశం




**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 19(డిడి9 వార్త):**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని, కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై ఉమ్మడి జిల్లా నాయకులతో చర్చించారు.ఈ సందర్భంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం, ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేయడం వంటి అంశాలపై నాయకులు చర్చించినట్లు తెలిపారు.

సమావేశంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, మేయర్ ఉమారాణి, ఎమ్మెల్యే మదన్ మోహన్, కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు మనాల మోహన్ రెడ్డి, ఇరవత్రి అనిల్, కేశ వేణు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ తదితర కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సిరికొండ మండలం సంపూర్ణంగా బంద్.



**సిరికొండ 19 ఆగస్టు(డీడీ9 వార్త న్యూస్ ):**

బుధవారం సిరికొండ మండల కేంద్రంలో ఆదివాసి నాయకులు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సంపూర్ణంగా బంద్ ప్రకటించారు. తుడుం దెబ్బ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నిర్వహించే పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్లలో స్థానిక ఆదివాసీలకు 75% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘాలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. స్వచ్ఛంద మద్దతు స్థానిక వ్యాపారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపారు. వర్తకులు, ప్రజల సహకారంతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంద్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు. కుంరం.యాదవ్ రావ్, ఆదిలాబాద్ జిల్లా సార్మేడి తోడసం. అమృత్ రావ్, మాజి యంపిపి, అమృత్ రావ్, మాజి రిమ్మ సర్పంచ్ అనీల్ కుమార్ మరియు ఆదివాసి నాయకులు దెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత సర్పంచ్ కుటుంబానికి చేయూత

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 19(డీడీ9 వార్త) :**

ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామ సర్పంచ్ బెజ్జారపు పావని ఆకస్మిక మరణం పట్ల బోధన్ మండల సర్పంచుల ఫోరం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. బుధవారం ఫోరం ప్రతినిధులు బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు పోరెడ్డి గంగాధర్ చేతుల మీదుగా రూ. 50 వేల ఆర్థిక సాయాన్ని సర్పంచ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గంగాధర్ మాట్లాడుతూ... అకాల మరణం చెందిన పావని సేవలు ఆదర్శనీయమని, ఆమె కుటుంబానికి ఫోరం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. సర్పంచులకు ఎలాంటి సమస్య వచ్చినా ఒకరికొకరు అండగా నిలవడమే తమ ఫోరం ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే ఈ ఆర్థిక సాయం అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

## అటవీ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 19(డిడి9 వార్త):**

అటవీ భూముల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు.బుధవారం కలెక్టర్ అధ్యక్షతన అటవీ భూములకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా అటవీ అధికారి నీరజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అటవీ భూముల పరిరక్షణ, వినియోగం, భూ సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూములకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, భూముల స్థితిగతులపై స్పష్టమైన వివరాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీ భూములపై ఆక్రమణలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అటవీ భూములను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో అటవీ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని జిల్లాలోని అటవీ భూములకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు.

## జీవో 97ను వెంటనే ఉపసంహరించుకోవాలి

### కోటగిరిలో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన




**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 19(డీడీ9 వార్త) :**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.ఎఫ్, డి.ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కోటగిరి మండల కేంద్రంలో బుధవారం పాలిటెక్నిక్ విద్యార్థులు ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి చేపట్టిన ఈ నిరసనతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పీడీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాల్‌రాజ్, డీఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జీవన్ రాథోడ్ మాట్లాడుతూ.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కిల్ యూనివర్సిటీ పేరుతో పాలిటెక్నిక్ డిప్లమా కోర్సును శక్తి పాలసీలోకి కలుపుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 97 దారుణమన్నారు. పాలీసెట్ ద్వారా ప్రవేశం పొంది మూడేళ్లపాటు చదివే టెక్నికల్ డిప్లమా కోర్సును ఐటీఐతో సమానం చేయడం, లేబర్ యాక్టివిటీ కిందకు తీసుకురావడం విద్యార్థులను తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేయడమేనని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే జీవో 97ను రద్దు చేసి, శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాంకేతిక విద్యామండలిని మరింత బలోపేతం చేసి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సాయికుమార్, ఉదయ్, జాదవ్ ప్రణయ్, సామాజిక కార్యకర్త తోట శ్రీకాంత్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటోల ధరల పెంపునకు కస్టమర్లు సహకరించాలి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 19(డీడీ9 వార్త) :**

మార్కెట్‌లో పెరిగిన పేపర్, కలర్ కెమికల్స్ ధరలను దృష్టిలో ఉంచుకొని పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోల ధరలను పెంచుతున్నట్లు 'బోధన్ సీనియర్ ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్' ప్రకటించింది. ఈ మేరకు నిర్వహించిన సభ్యుల సమావేశంలో ధరల సవరణపై ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. నూతన ధరల ప్రకారం 8 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలకు రూ.100, 16 ఫోటోలకు రూ.150 లు, అలాగే మొబైల్ ఫోటోలకు రూ.50లుగా నిర్ణయించారు. ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం వల్లే తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, కస్టమర్లు, వినియోగదారులు తమకు పూర్తిస్థాయిలో సహకరించాలని సంఘం ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు మురళి కటికల, ఉపాధ్యక్షుడు శంకు గణేష్, కార్యదర్శి సోముల అనిల్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎర్ర శ్రీకాంత్, క్యాషియర్లు ఉమాకాంత్, మాధవ్, గౌరవ అధ్యక్షులు అనిల్ గౌడ్, అశోక్, పాండు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాలూర బైపాస్ వద్ద 9.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 19(డీడీ9 వార్త) :**

సాలూర మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను బోధన్ రూరల్ ఎస్ఐ రాజశేఖర్ వెల్లడించారు. సాలూర బైపాస్ మార్గంలో పోలీసులు బుధవారం తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా వచ్చిన ఆటోను అడ్డుకుని సోదా చేయగా 9.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించి, పట్టుబడిన నిందితుడితో పాటు బియ్యాన్ని వారి సమక్షంలో పంచనామా నిర్వహించారు. పౌర సరఫరాల శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 19(డిడి9 వార్త):**

ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కామారెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎన్నికల విభాగం అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో వ్యత్యాసాలను గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తైన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు.నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై గుర్తింపును నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించాలని, అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాల్లో చేపడుతున్న చర్యలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి రాష్ట్ర స్థాయికి పంపాలని ఆదేశించారు.ఎస్ఐఆర్



ప్రక్రియను సులభంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్లకు సూచించారు.ఓటర్లకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించి, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హాజరయ్యేలా చూడాలని తెలిపారు.నోటీసుల జారీ, క్లెయిమ్‌లు–అభ్యంతరాల పరిష్కారం తదితర ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ..ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ, సమయాలను ముందుగానే ఖరారు చేయాలని సూచించారు.అలాగే ఆయా కేంద్రాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్, సిబ్బంది, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ సోయం.బాపూరావు సుడిగాలి పర్యటనలు

- ఐటీడీఏ ద్వారా మరిన్ని ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రికి విన్నవిస్తా
- గిరిజన ఆదివాసి గ్రామాలలో గుడిసెలు లేకుండా పట్టణాలతో పోటీపడే విధంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మాజీ ఎంపీ సోయం. బాపూరావు

**అందూర్ 19 ఆగస్టు ( డిడి9 వార్త న్యూస్ ):**

బోథ్ మండలంలోని అందూర్, మందబోగుడ, నాగపూర్ గ్రామాలలో పర్యటించారు ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా నాగపూర్ గ్రామానికి రోడ్డు సౌకర్యంతో పాటు రేషన్ షాపు ఏర్పాటుకు కృషి చేస్తానని, మందబోగుడ



గ్రామంలో గ్రామానికి బీటీ రోడ్డు, సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడి భవనం త్వరలో నిర్మిస్తామని,అందుర్ గ్రామంలో 25 ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని, గ్రామానికి ఆనుకొని ఉన్న వాగు నీళ్లు ఊరిలోకి రాకుండా రిటైనింగ్ వాల్ ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గుడిసెల్లో నివసిస్తున్న పేద ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని, ఆదివాసి గ్రామాలలో కనీస మౌలిక వస్తువుల కల్పనకు జిల్లా ఇన్చార్జి మంత్రితో మాట్లాడి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో సిసి రోడ్లు, వివో బిల్డింగులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంటే తామేదో చేసినట్టుగా కొందరు తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు గిరిజన గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోటే సాధ్యమవుతుందని ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడటానికి ముఖ్యమంత్రి గారు చొరవ చూపుతున్నారని త్వరలోనే ప్రతి ఆదివాసి గుడేనికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, సర్పంచులు అందూర్ సర్పంచ్ పెందుర్ పృథ్వీరాజ్, నక్కలవాడా సర్పంచ్ అడప నవీన్ కుమార్, కుచ్లాపూర్ గ్రామ సర్పంచ్ మైలి.నారాయణ, నాగపూర్ గ్రామ సర్పంచ్ దేవరావ్,ఇచ్చోడా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జలై జాకు, సోనాల మండల అధ్యక్షులు గాజుల.పోతన్న, సీనియర్ నాయకులు షేక్ అబూద్, మహమ్మద్, అబ్రార్, ఆదివాసీ నాయకులు మడావి.జలపతి, దేవదాస్ చౌహాన్, పెందూర్. గంగాధర్, మడావి. లక్ష్మణ్, ఆత్రం. అనిల్, మారుతి, నాగపూర్ గ్రామ ఉపసర్పంచ్ ప్రభాకర్, రాజేష్ , నియోజకవర్గ నాయకులు జల్కే. పాండురంగ, శ్రీకాంత్ రెడ్డి, అచ్చుతానంద రెడ్డి, మల్లేష్, కుంటా. ప్రవీణ్ రెడ్డి, కిషన్, రవి, రాజు రెడ్డి, ముఖ్య నాయకులు, గ్రామ పటేన్లు, మహాజన్, దేవర, నాయక్, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టజీవుల మధుర జ్ఞాపకాలను భద్రపరిచేది ఫోటోగ్రాఫర్లే

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 19(డీడీ9 వార్త) :**

సామాజిక బాధ్యతతో పాటు వృత్తిధర్మాన్ని నిర్వర్తిస్తూ, సమాజంలోని యథార్థ సంఘటనలను బాహ్య ప్రపంచానికి చాటిచెప్పడంలో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల పాత్ర ఎంతో విశిష్టమైనదని బోధన్ టౌన్ సీఐ వెంకటనారాయణ అన్నారు. బోధన్ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటనారాయణ, అసోసియేషన్ నాయకులు కలిసి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగుర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ... మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చినప్పటికీ, వృత్తిదారుల శ్రమకు, సృజనాత్మకతకు ఉన్న గుర్తింపు ఎప్పటికీ మారదన్నారు. మానవ జీవితంలో చెరిగిపోని తీపి గుర్తులతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలను, ప్రజా సమస్యలను కళ్లకు కట్టినట్లు సమాజం ముందుకు తీసుకెళ్లే శక్తి ఒక్క ఫోటోగ్రాఫర్‌కే ఉందన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు




వృత్తిపరంగా ఎన్ని సవాళ్లు ఎదురైనా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేవలం తమ వృత్తికే పరిమితం కాకుండా, ప్రతి ఏటా సమాజ సేవలో భాగంగా పేదలకు సాయపడటం అభినందనీయమన్నారు. వేడుకల్లో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరుపేదలకు, బాటసారులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు, ప్రతినిధులు, పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

- మాతా శిశు మరణాలను 10 లోపు నియంత్రించాలి
- వైద్యాధికారుల జూమ్ సమీక్షలో డీఎంహెచ్ఓ డాక్టర్ బి.రాజశ్రీ

**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 19(డీడీ9 వార్త) :**

జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.రాజశ్రీ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు, మాతా శిశు మరణాలు, జీవనశైలి వ్యాధులు, క్షయ, వ్యాధి నిరోధక టీకాలపై వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆమె జూమ్ ద్వారా సమీక్షా



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ నీటి ట్యాంకులను వారానికోసారి తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. బ్లీచింగ్ పౌడర్ కలిపిన క్లోరినేషన్ నీటినే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీటి నిల్వలను తొలగించి, ఖాళీ ప్లాట్లు, మురికినీటి గుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. డెంగీ వ్యాధి సోకిన ఇంటి చుట్టూ 50 ఇళ్ల వరకు పైరెత్రం స్ప్రే, 100 ఇళ్ల వరకు టెమిపాస్ స్ప్రే చేయాలన్నారు. ఇంటింటికీ జ్వర సర్వే నిర్వహించడంతో పాటు ఉచిత ఆరోగ్య శిబిరాలు, యాంటీ లార్వా స్ప్రే, ఫాగింగ్ చేపట్టాలన్నారు. ప్రతీ శుక్రవారం 'ఫ్రైడే–డ్రై డే' తప్పక పాటించాలన్నారు. నీటి నాణ్యతను పరీక్షించి టైఫాయిడ్, డయేరియా, కలరా వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్త పడాలన్నారు. మాతా శిశు మరణాల సంఖ్యను 10 లోపు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 30 ఏళ్లు పైబడిన అందరికీ బిపి, మధుమేహం, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేపట్టి వివరాలను ఎంఓ లాగిన్‌లో నమోదు చేయాలన్నారు. చిన్నపిల్లల్లో క్షయ వ్యాధిని గుర్తించి చికిత్స అందించాలని, బాధితులు 6 నెలల పూర్తి కోర్సు వాడేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డీటీసీఓ డాక్టర్ దేవి నాగేశ్వరి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వెంకన్న, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ శ్రావ్య, ఫార్మసీ సూపర్‌వైజర్ నారాయణ, పీహెచ్‌సీల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో ఏడాది క్రితం జరిగిన చోరీ కేసు ఛేదింపు

- ఫింగర్ ప్రింట్, సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు..
- కర్ణాటకకు చెందిన సకత్ గోపి అరెస్ట్

**బీర్కూర్, ఆగస్టు 19(డిడి9 వార్త):**



బీర్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడాది క్రితం జరిగిన రెండు ఇళ్ల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. కర్ణాటకకు చెందిన సకత్ గోపిని పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు బీర్కూర్ ఎస్సై తెలిపారు. 2025 ఆగస్టు 1న రాత్రి సుమారు 7 గంటల సమయంలో ఇంటి యజమాని రాజప్ప ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో సత్య నారాయణ అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఇంటి తాళం, బీరువా తాళాలు పగులగొట్టి ఉండటంతో పాటు వస్తువులు చెల్లాచె దురుగా కనిపించాయి.బీరువాలో ఉన్న 4 గ్రాముల బంగారం, రెండు జతల కమ్మలు, సుమారు 20 తులాల వెండి, నాలుగు నడుము గొలుసులు, 5 తులాల వెండి పట్ట గొలుసులు చోరీకి గురైనట్లు విజయలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అదే రాత్రి ఎదురుగా నివసించే శంభు అంజమ్మ, లేట్ విట్టల్ రావు భార్య ఇంటి తాళం కూడా పగులగొట్టి, బీరువాలో ఉన్న రూ.2,000 నగదును దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. రెండు ఇళ్లలో చోరీకి గురైన వస్తువుల మొత్తం విలువ సుమారు రూ.22,000గా ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయలక్ష్మి తమి ళనాడులో ఉండటంతో ఆమె తరఫున సత్య నారాయణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ కేసు దర్యాప్తును బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి, బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, పర్యవేక్షణలో బీర్కూర్ ఎస్సై వి.కె. రాములు చేపట్టారు.ఫింగర్‌ప్రింట్ టెక్నాలజీ, సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసా గించగా కర్ణాటకకు చెందిన సకత్ గోపి అనుమానితుడిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.ఈ క్రమంలో ఆగస్టు 19న మహారాష్ట్ర నుంచి బోధన్ వైపు వెళ్తున్న సకత్ గోపి బరంగేడిగి గ్రామం వద్ద అను మానాస్పదంగా సంచరిస్తుండగా పెట్రోలింగ్ పోలీసుల కంటపడ్డాడు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, సుమారు ఏడాది క్రితం బీర్కూర్‌లో జరిగిన చోరీలో తన ప్రమేయం ఉన్నట్లు వెల్లడించినట్లు తెలిపారు.అతని వద్ద నుంచి ఒక ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకుని, నిందితుడిని రిమాండ్‌కు తర లించినట్లు బీర్కూర్ ఎస్సై తెలిపారు. కేసులో మిగిలిన దర్యాప్తు కొనసాగుతోం దన్నారు. కాగా, సకత్ గోపి గతంలో 2022లో బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసులోనూ రిమాండ్‌కు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

# పోలీస్ కొలువుల సాధనకు ఉచిత శిక్షణ

## ఈ నెల 23న ప్రవేశ పరీక్ష

**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 19(డీడీ9 వార్త) :**




నిజామాబాద్ కమిష నరేట్ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల పోటీ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు సీపీ పి.సాయి చైతన్య వెల్లడించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల అభ్యర్థులు సంబంధిత పోలీస్ స్టేషన్లలో లభించే క్యూఆర్ కోడ్/గూగుల్ ఫామ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. శిక్షణ అభ్యర్థుల ఎంపిక కోసం ఆగస్టు 23న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 200 మార్కులకు ఆబ్జెక్టివ్ టైప్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహి స్తున్నట్లు చెప్పారు. మాక్లూర్ విజయ రూరల్ ఇంజనీరింగ్ కాలేజీ నిజామాబాద్ డివిజన్, క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీ ఆర్మూర్ డివిజన్, జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్ బోధన్ డివిజన్ లలో సెంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎంపికైన వారికి సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. ఉచిత స్టడీ మెటీరియల్‌తో పాటు 10 గ్రాండ్ టెస్ట్‌లు నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు 9951943656, 8712533273 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

# సిరికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ

- ప్రజలలో నమ్మకం పెంచే విధంగా పోలీసు విధులను నిర్వర్తించాలి
- మండలంలో గంజాయి, గుడుంబా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అడ్డుకట్ట వేయాలి.
- సిబ్బంది పనితనం మరింత మెరుగుపడాలి.
- ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫేక్ నెంబర్ ప్లేట్స్ జరగకుండా పర్యవేక్షించాలి.
- స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పెండెన్సీ లేకుండా చూడాలి.

**సిరికొండ 19 ఆగస్టు (డిడి9 వార్త న్యూస్ ):**





సిరికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరిశీలించడం జరిగింది. మొదటగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి స్టేషన్లో ఉన్న వాహనాలను, పరిశుభ్రతను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల స్థితిగతులపై ఆరా తీశారు. సిబ్బంది విధులను పట్టికను స్టేషన్ రికార్డులను పూర్తిగా పరిశీ లించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, గుడుంబా లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించా లన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది విధులు మెరుగుపడాలని సిబ్బంది మరింత క్రమశి క్షణతో ప్రతిరోజు విధులను నిర్వర్తిం చాలని సూచించారు. మండల పరిధిలో ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరచుకో వాలని గ్రామాలను సందర్శిస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ అధికారిని కేటాయించి గ్రామం యొక్క పూర్తి సమాచారాన్ని సేకరించాలని సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకో వాలని తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్య పరచాలని సూచించారు. ప్రజలలో పోలీసుల పట్ల ఉన్న గౌరవాన్ని నమ్మకాన్ని పెంచే విధంగా దర్యాప్తులను చేపట్టి, పోలీస్ స్టేషన్ నందు ఎలాంటి పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను ఎప్ప టికప్పుడు పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయిస్తూ వారికి శాశ్వత పరిష్కారం చూపించాలి అని తెలిపారు. సిబ్బంది మంచి ప్రవర్తన, క్రమశిక్షణను కలిగి ఉండాలని విధులలో నిర్లక్ష్యం వహించకూ డదని తెలిపారు. చిన్న చిన్న నేరాలు జరిగి నప్పుడే వాటిని అరికట్టాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ రికార్డుల నవీకరణ జరగాలని వారింట్లు, సమన్సు జారీ చేస్తూ నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ రౌడీషీటర్లను, సస్పెక్ట్ షీట్లను తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని, వారి స్థితిగతులను తెలుసుకుంటూ ఉండాలని తెలిపారు. మండల పరిధిలో సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిం చాలని మరియు ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టా లన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్,ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్, ఎస్ఐ బి విక్రమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాలూర పీఆర్ టీయూ అధ్యక్షుడిగా కల్లూర్ శంకర్



**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 19(డీడీ9 వార్త) :**

పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ సంఘం సాలూర మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హోరాహోరీగా సాగిన అధ్యక్ష పదవి పోటీలో కల్లూర్ శంకర్ డ్రా పద్ధతి ద్వారా విజయం సాధించగా, మిగిలిన పదవులన్నింటికీ బాధ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా సింగారి లక్ష్మణ్, అసోసియేట్ అధ్యక్షులుగా జి.గోవర్ధన్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా డి.సు ధారాణి బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యక్షులుగా ఎండి.ఫక్రుద్దీన్, మహిళా ఉపాధ్యక్షు రాలుగా కె.జ్యోతి, కార్యదర్శిగా కె.శ్రీనివాస్, మహిళా కార్యదర్శిగా టి.ప్రమీల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు పి.మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రచార కమిటీ కన్వీనర్ జి.రవీందర్ రెడ్డి, మాజీ బోధన్ డివిజన్ అధ్యక్షులు ఎ.శంకర్, బోధన్ అధ్యక్షులు థామస్, పోతంగల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బోధన్ అర్బన్ అధ్యక్షులు కైరాన్, ప్రధాన కార్యదర్శి గంగాధర్ తో పాటు వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు, సాలూర మండల ప్రాథమిక సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఖరీఫ్ ధాన్యం సేకరణకు ముందే సమగ్ర నిల్వ ప్రణాళిక

- కొత్త ధాన్యం రాకకు ముందే నిల్వ సామర్థ్యం సిద్ధం చేయాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 19(డిడి9 వార్త):**



రాబోయే ఖరీఫ్ 2025-26 సీజన్‌లో రైతుల నుంచి సేకరించనున్న వరి ధాన్యానికి అవసరమైన నిల్వ సామర్థ్యాన్ని ముందుగానే సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వ ఏర్పాట్లపై బుధవారం కామారెడ్డి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత మూడు సీజన్లకు సంబంధించి మిల్లర్ల నుంచి రావాల్సిన కస్టమ్ మిల్డ్ రైస్ బకాయిలతో పాటు జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ధాన్యం నిల్వ పరిస్థితిని కలెక్టర్ సమీక్షించారు. అక్టోబర్ 2026 చివరి వారం నుంచి కొత్త ధాన్యం జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున, అప్పటిలోగా అవస రమైన నిల్వ సామర్థ్యాన్ని సమకూర్చుకో వాలని సూచించారు.బాన్సువాడ, కామారెడ్డి, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ల పరిధిలో ధాన్యం నిల్వకు అనువైన ప్రభుత్వ, ఖాళీ భూములను గుర్తించి క్యాప్ స్టోరేజ్, సైలో బ్యాగ్ నిల్వ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెంటనే సమర్పించాలని ఆర్డీ వోలను ఆదేశించారు.అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఇతర సంస్థల వద్ద ఖాళీగా ఉన్న గోదాములను ధాన్యం నిల్వకు వినియోగించుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రస్తుత నిల్వ సామర్థ్యానికి అదనంగా మరిన్ని నిల్వ కేంద్రాలను గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర గోదాముల సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డిఫాల్ట్ రైస్ మిల్లుల ప్రాంగణాల్లో నిల్వ ఉన్న మొక్కజొన్న, జొన్నలను ఖాళీ చేయించేందుకు పెండింగ్‌లో ఉన్న విడుదల ఉత్తర్వులను వేగవంతం చేయాలని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌కు సూచించారు.గత సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్డ్ రైస్ బకాయిలు ఉన్న మిల్లర్లు మిల్లింగ్, ధాన్యం డెలివరీ ప్రక్రియను వేగవంతం చేసి, కొత్త ధాన్యం రాకకు ముందే మిల్లుల సామర్థ్యాన్ని ఖాళీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలోని చక్కెర కర్మాగారాల యాజమాన్యాలు తమ ఖాళీ ప్రాంగణాలను ధాన్యం నిల్వకు అందు బాటులోకి తీసుకురావడానికి అవసరమైన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.న్యాయపరమైన వివాదాల్లో ఉన్న నిల్వ ప్రాంగణాలకు సంబంధించి అవసరమైన అనుమతులను సత్వరమే పొందేందుకు చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి శాఖ తమ ఆధీనంలో ఉన్న ఖాళీ గోదాములు, నిల్వ ప్రాంగణాలు, అందుబాటులో ఉన్న స్థలాల పూర్తి వివరాలను ఆలస్యం చేయకుండా అందించాలని కలెక్టర్ సూచించారు.అన్ని శాఖల వివరాలను సమీకరించి సమగ్ర జిల్లా ధాన్యం నిల్వ ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. కొత్త సీజన్ ధాన్యం జిల్లాకు చేరుకునే సమయానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేయాలని, రైతుల నుంచి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచే యాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. తీసుకున్న చర్యలకు సంబంధించిన సమగ్ర నివేదికను వారం రోజుల్లోగా సమర్పిం చాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.నిల్వ సామర్థ్యం, ధాన్యం సేకరణకు సంబంధించిన ఏర్పాట్లపై శాఖల వారీగా సాధించిన పురోగతిని నిశితంగా పర్యవేక్షిస్తామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ తెలిపారు.సమన్వయ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా మేనేజర్ టీజీఎస్‌సీఎస్‌సీఎల్, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా సహకార అధికారి, తెలంగాణ రాష్ట్ర గోదాముల సంస్థ ప్రాంతీయ మేనేజర్, ఆర్‌డీవోలు, చక్కెర కర్మాగారాల ప్రతినిధులు, మార్క్‌ఫెడ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జైతాపూర్ ఎల్లమ్మ ఆలయంలో చోరీ




**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 19(డీడీ9 వార్త) :**

ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారని ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమా తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఆమె వెల్లడించారు. ఈ నెల 17, 18 తేదీల మధ్య రాత్రి వేళ దుండగులు ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి 5 గ్రాముల బంగారు పుస్తెలు, 5 తులాల వెండి తొట్టెను అపహరించుకుపోయారని పేర్కొన్నారు. ఉదయాన్నే చోరీని గమనించిన గ్రామ సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్లు చెప్పారు. సర్పంచ్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# పేదింటి సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు19, :**

రాయికోడ్ మండలంఅల్లాపూర్ గ్రామానికి చెందిన ఉసి రికెపల్లి మల్లన్న నాగమణి కుటుంబం నూతనంగా నిర్మించిన గృహంలో బుధవారం నిర్వహించిన గృహప్రవేశ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని గృహప్రవేశ వేడుకను విజయవంతం చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలి

**సదాశివపేట, ఆగస్టు 19,**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని రెండవ పిఆర్సి ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈరోజు సదాశివపేట మండల ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ దీక్ష ను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు..ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు అనేక రకాల హామీలు ఇచ్చి ఇప్పుడు తుంగలో తొక్కుతుంది అన్నారు ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేస్తామని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని వేతనాలు పెంచుతామని పెంచుతామని హామీ ఇచ్చింది అన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by BATHULA KUMARA RAJA on behalf of GARUDA, printes at and published at H.No 2-86/1 PLOT NO. 26-SP, SY NO 420 sager highway, ragannaguda village, abdullapur mandal RANGAREDDY , TELANGANA- 502518